

నూజివీడు సబ్ రిజిస్ట్రార్‌గా ఫణి సీతారామరాజు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్



నూజివీడు సబ్ రిజిస్ట్రార్‌గా ఫణి సీతారామరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సబ్ రిజిస్ట్రార్ రాఘవరావు జులైలో ఉద్యోగ విరమణ చేశారు. నాటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉండటంతో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అరుణ్‌కుమార్ ఇనఛార్జి బాధ్యతలు నిర్వహించారు. ప్రభుత్వం ఫణి సీతారామరాజును మంగళవారం నియమించింది. ఫణి సీతారామరాజు పాలకొల్లు సబ్ రిజిస్ట్రార్‌గా పని చేస్తూ బదిలీపై నూజివీడు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తానని, నాన్ జ్యుడీషియల్ స్టాంపుల కొరత లేకుండా అందుబాటులో ఉంచడమే ప్రధాన లక్ష్యమని చెప్పారు.

రంగు మారితే

ధాన్యం కొనేదెవరు..!

- తుపానుకు నేలనంటి నీటిలో నానిన వరి పంట
- రెండు జిల్లాల్లో లక్ష ఎకరాలకుపైగా ఇదే పరిస్థితి
- ధాన్యం రంగు మారుతుందని చెబుతున్న రైతులు
- పశ్చిమలో ధాన్యం కొనుగోలు ప్రారంభం, ఏలూరు జిల్లాలోనూ సన్నద్ధత
- రంగుమారిన ధాన్యం కొనుగోలుపై నిబంధనలు ప్రకటించని ప్రభుత్వం
- రైతులు నష్టపోయే వరకూ పట్టించుకోరా?

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

తుపాను ప్రభావంతో నేలనంటిన వరి పంట రంగుమారే అవకాశం ఉండటంతో ఆ ధాన్యం ఏవిధంగా కొనుగోలు చేస్తారో స్పష్టత ఇవ్వకుండా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించడంపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇదే అదునుగా మిల్లర్లు రైతులను పెద్దఎత్తున దోపిడీ చేసే పరిస్థితి ఏర్పడనుందని, గతంలోనూ ఇదేవిధంగా జరిగిందని గత అనుభవాలను రైతులు గుర్తు చేసుకుంటున్నారు. రంగుమారిన ధాన్యం కొనుగోలుపై స్పష్టత ఇచ్చి ముందుకు సాగాలని అన్నదాత కోరుతున్నాడు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రారంభమైంది. పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం ధాన్య కొనుగోళ్లు ప్రారంభించి 60 టన్నులు కొనుగోలు చేశారు. ఏలూరు జిల్లాలో మరో రెండు, మూడు రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మొంథా తుపాను ప్రభావంతో నేలనంటి నీటిలో నానిన పొలాల్లో ధాన్యం రంగు మారనున్నట్లు రైతులు చెబుతున్నారు. రంగుమారిన ధాన్యం కొనుగోలు ఏవిధంగా కొనుగోలు చేస్తారో ప్రభుత్వం ఇప్పటి వరకూ ఎటువంటి నిబంధనలు విడుదల చేయలేదు. చూద్దాంలే అన్నట్లు అంతా వ్యవహరిస్తున్నారు. మిల్లర్లు ధరలో కోతలు పేట్టేవరకూ పట్టించుకోరా అన్న అనుమానాలు నెలకొన్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో మిల్లులకు చేరిన ధాన్యాన్ని ఆపివేసి తేమశాతం, రంగుమారిన ధాన్యంకు అదనంగా ఫోన్‌పే ద్వారా డబ్బులు వసూలు చేసిన పరిస్థితిని రైతులు గుర్తుచేసుకుంటున్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో పశ్చిమగోదారి జిల్లాలో 2.05 లక్షల ఎకరాలు, ఏలూరు జిల్లాలో



1.95 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. ఇటీవల విరుచుకుపడిన మొంథా తుపాను వరిసాగుపై తీవ్ర ప్రభావం చూపింది. ఈదరుగాలులకు వరిపొలాలు నేలనంటాయి. చాలాచోట్ల ఇప్పటికీ వరి పంట నీటిలోనే నానుతుంది. వ్యవసాయాధికారుల అంచనాల ప్రకారం రెండు జిల్లాల్లో దాదాపు 35 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో పంట దెబ్బతింది. అధికారులు లెక్కించిన పంటంతా 33 శాతంపైనే దెబ్బతిన్నదే. నేలనంటిన పంట రెండు జిల్లాల్లో లక్షకుపైగా ఎకరాల్లో ఉంటుందని తెలుస్తోంది. నేలనంటి, నీటిలో ఉన్న పంట కచ్చితంగా రంగు మారే అవకాశం ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం 17 శాతానికిపైగా తేమ ఉంటే ధాన్యం తీసుకోరు. అదేవిధంగా ఐదు శాతానికి మించి రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయని పరిస్థితి ఉంది. ఏలూరు జిల్లాలో 5.75 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమలో 6.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని తుపానుకు ముందు అధికారులు అంచనా వేశారు. వరిపంట ఈనిక, గింజ గట్టిపడే దశలో తుపాను రావడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావని అన్నదాత తీవ్ర ఆవేదనకు గురవుతున్నాడు. ఈ తరుణంలో రంగుమారిన ధాన్యం పేరుతో మిల్లర్లు ధరలో కోత విధిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. రంగుమారిన ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం ముందుగానే స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

మిల్లర్లు కొర్రీలు పెడితే పరిస్థితి ఏమిటి?

తుపాన్లు, వర్షాలు వచ్చినప్పుడు మిల్లర్లు రైతుల పట్ల అత్యంత దారుణంగా వ్యవహరించిన తీరు అందరికీ అనుభవమే. తేమ, రంగుమారిన కారణాలతో రైతుల నుంచి మిల్లర్లు ఎదురు డబ్బులు వసూలు చేయడం, భారీగా ధరలో కోత విధించడం అందరికీ తెలిసిందే. ప్రభుత్వం ముందుగానే మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని అంతా కోరుతున్నారు. ధాన్యం కొనుగోలు ముమ్మరంగా ప్రారంభమయ్యే వరకూ పట్టించుకోకపోతే ఈలోపు చాలామంది రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది.

నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలి

కె.శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి

రంగుమారిన, తడిచిన ధాన్యం కొనుగోలులో నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలి. ఇప్పటి వరకూ ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. వెంటనే స్పష్టత ఇవ్వాలి. గింజ గట్టిపడే దశలో వర్షాలు రావడంతో తాలు శాతం పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. నిబంధనలు సడలించి కొనుగోలు చేయకపోతే రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారు. దళారులు రంగ ప్రవేశం చేయకుండా నివారించాలి.

సహకార బ్యాంకుల్లో తప్పులు చేస్తే కఠిన చర్యలు

ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని సహకార బ్యాంకుల్లో పని చేస్తున్న సిబ్బందిగానీ, పాలకవర్గ సభ్యులుగానీ ఏవైనా తప్పులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రాష్ట్ర ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు స్పష్టం చేశారు. స్థానిక క్రాంతి కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ మహాజన సభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మహాజన సభను విజయవంతంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తాడేపల్లిగూడెంలోని బ్యాంకుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై చర్యలు తీసుకోవడం, ఆడిటర్ల నియామకంపై చర్చించి తగిన తీర్మానాలు చేసినట్లు తెలిపారు. కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రైతులకు అందించాల్సిన సేవలు, వడ్డీ రాయితీ, ప్రభుత్వ సహకారం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించామన్నారు. రానున్న రోజుల్లో నష్టాల్లో ఉన్న డిసిసిబిని లాభాల బాట పట్టించడమే కాకుండా, రైతాంగానికి మరింత మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని గన్ని వీరాంజనేయులు తెలిపారు. డిసిసిబిలను కమర్షియల్ బ్యాంకులతో పోటీగా రైతులకు సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు యుపిఐ లావాదేవీలు, ఆన్‌లైన్ పేమెంట్, క్యూఆర్ కోడ్ వంటి సదుపాయాలను రాబోయే నెలలో ప్రారంభిస్తామని తెలిపారు. ఇప్పటికే కోఆపరేటివ్ వ్యవస్థలో కంప్యూటరీకరణ పూర్తయిందని, మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థను ఆధునికీకరించామని చెప్పారు.



మాట్లాడుతున్న గన్ని వీరాంజనేయులు

తదుపరి కాలంలో సిబ్బందిగానీ, పాలకవర్గ సభ్యులుగానీ అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, రికవరీ చర్యలు కూడా చేపడతామని గన్ని వీరాంజనేయులు హెచ్చరించారు. సహకార వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా బ్యాంకులు ముందుకు సాగాలని సూచించారు. అనంతరం డిసిఎంఎస్ ఛైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి డిసిసిబి బ్యాంక్ మహాజన సభ సమావేశంలో పలువురు ఛైర్మన్లు సమస్యలు తెలిపారని, వాటి పరిష్కారానికి ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటారని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. డిసిసిబి రూ.6500 కోట్ల టర్నోవర్ కలదని, రానున్న రోజుల్లో దీనిని రూ.పది వేల కోట్లు టర్నోవర్‌కు గన్ని కచ్చితంగా తీసుకెళ్తారన్నారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు డిసిఎంఎస్ తరపున అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డిసిసిబి సిఇఒ సింహాచలం, ఏలూరు డిసిఒ శ్రీనివాస్, ఒఎస్‌డి వెంకటేశ్వరరావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని సొసైటీ, బ్యాంకుల ఛైర్మన్లు పాల్గొన్నారు.

'సోషలిజమే భవిష్యత్తు'పై రేపు సదస్సు

సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు

ఆశాలతో కలిసి కరపత్రాల విడుదల

ప్రజాశక్తి - భీమడోలు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆశాలు

సిఐటియు అఖిలభారత 18వ మహాసభ డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖ పట్నంలో జరుగుతున్న సందర్భంగా ఈ నెల ఆరో తేదీన ఏలూరు లో 'సోషలిజమే భవిష్యత్తు' అనే అంశంపై భారీ సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగ రాజు తెలిపారు. మంగళవారం ఆయన గుండుగొలను, పూళ్ల పిహెచ్‌సిల వద్ద ఆశా కార్యకర్తలతో కలిసి సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లింగరాజు మాట్లాడుతూ ఈ సదస్సుకు సిఐటియు ఉమ్మడి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి బివి.రాఘవులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు తదితర ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆరో తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరులోని సీతారాం భర్తీయా కళ్యాణ మండపంలో ఈ సదస్సు జరుగుతుం దన్నారు. కార్మికులు, ఉద్యోగులు పెద్దఎత్తున ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నేతలు పద్మ, నయోమి, ఉదయమణి, దైవమణి పాల్గొన్నారు.

సమస్యలపై మున్సిపల్ కార్మికుల మెరుపు సమ్మె

జీతాలు పెంచేందుకు కమిషనర్ అంగీకారం

తాత్కాలికంగా సమ్మె విరమణ

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి నగర పంచాయతీలో పారిశుధ్య కార్మికులు మెరుపు సమ్మెకు సిద్ధమయ్యారు. పట్టణంలో రెండు గంటలు పారిశుధ్య పనులు స్తంభించాయి. నాలుగేళ్ల నుంచి హెల్త్ అలవెన్సులు, పెరిగిన జీతాలు చెల్లించలేదని, అధికారులకు, ఎంఎల్‌ఎకు మొర పెట్టుకున్నా తమ సమస్య పరిష్కారం కావటం లేదని పారిశుధ్య కార్మికులు మంగళవారం ఉదయం పనులు బంద్ చేసి మెరుపు సమ్మెకు దిగారు. పట్టణ పెద్దలు మాజీ సర్పంచి చిట్లూరి ధర్మరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు తాటి అప్పారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌వియస్.నారాయణ, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి తుర్లపాటి బాబు, కమిషనర్ ఎ.రాంబాబు, ఎఐటియుసి మున్సిపల్ యూనియన్ నాయకులు వెలగాడి అనురాధ, బాలు, సర్వేశ్వరరావు, సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు వి.పద్మ, ఎం.కమలకుమారి, పి.నాగమణి, ఎల్.వంశీ, చిన్నయ్య మధ్య జరిగిన చర్చల్లో పారిశుధ్య కార్మికులకు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి రూ.21 వేలు ఇచ్చేందుకు కమిషనర్ అంగీకరం తెలపటంతో కార్మికులు మెరుపు సమ్మెను తాత్కాలికంగా విరమించారు. పది రోజుల్లో జీతాలు పెరిగినట్లు రుజువులు ఇవ్వకపోతే సమ్మెకు సిద్ధమని తెలిపారు.




నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

నూజివీడును ఎన్‌టిఆర్ జిల్లాలో విలీనం చేయండి

మంత్రివర్గ ఉపసంఘానికి సిటిజన్ ఫోరం వినతి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు నియోజకవర్గాన్ని విజయవాడ (ఎన్‌టిఆర్) జిల్లాలో కలపాలని కోరుతూ నూజివీడు సిటిజన్ ఫోరమ్ ప్రతినిధులు జిల్లాల పునర్విభజన కమిటీ మంత్రివర్గ ఉప సంఘానికి విజ్ఞాపన పత్రాలను అందించారు. ఈ మేరకు అమరావతి సచివాలయంలో మంగళవారం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం మంత్రి వంగలపూడి అనిత, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలను ఫోరమ్ ప్రతినిధులు కలిసి వినతి పత్రాలను అందించారు. జిల్లాల పునర్విభజన ప్రక్రియ చివరి దశకు రావడంతో నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో కలపాలనే ప్రజల ఆకాంక్షను వినతిపత్రం ద్వారా వారికి తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించారని, ఈ అభ్యర్థనను మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో చర్చించి సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సదరు వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి కార్యాలయంలో అందించారు. మంత్రులను కలిసినవారిలో ఫోరమ్ ప్రతినిధులు సయ్యద్ ఫరూక్, మల్లెపూడి రాజశేఖర్, సబ్బినేని శ్రీనివాస్, పివి.కుమార్, గొల్లపూడి రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న సిటిజన్ ఫోరం ప్రతినిధులు

కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి

ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కార్మికులకు కనీస వేతనం అమలుపరిచే విధంగా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో మంగళవారం అసంఘటిత కార్మికులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల తొమ్మిదో తేదీ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అసంఘటిత కార్మికుల సంక్షేమం, పనిచేసే ప్రదేశాల్లో భద్రత, న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సేవలపైన అవగాహన కల్పించారు. కార్మికులు పనిచేసే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు. ఎటువంటి న్యాయ సహాయం అవసరమైన న్యాయ సేవాధికార సంస్థలను నేరుగా లేదా 15100 టోల్ ఫ్రీ ద్వారా సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గోపాలకృష్ణ, ప్యానల్ లాయర్ కునా కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కె.రత్నప్రసాద్

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

అందుకు చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు దోహదం

ప్రజాశక్తి - టి.నరసాపురం

విద్యార్థుల్లో అంతర్గత నైపుణ్యాలతో పాటు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు చెకుముకి టాలెంట్ టెస్ట్ దోహదపడుతుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రచార కార్యదర్శి పురం శ్రీనివాస్ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి 2025 చెకుముకి టాలెంట్ టెస్ట్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల వరకు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని అప్పలరాజుగూడెం బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు కె.శశి అభినవ్, పి.తారక రిషిత్, పి.ధర్మఫణితేజ ప్రథమ స్థానంలో నిలవగా స్థానిక శ్రీసాయి సూర్య హైస్కూల్, విద్యార్థులు కె.దివ్యశ్రీ, జి.తులసిప్రియ, జి.షర్మిలాదేవి ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచారని, వీరు ఈ నెల 23వ తేదీ ఆదివారం ఏలూరులో నిర్వహించే జిల్లా స్థాయి పరీక్షలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎవి.నారాయణరావు, ఎస్.చైతన్యకుమార్, కె.పవన్‌కుమార్, బి.రామస్వామి, వాసు, జి.దీపా ఈశ్వరీ దేవి, ఎ.మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



టి.నరసాపురంలో...


భీమడోలు : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భీమడోలు హైస్కూల్ వేదికగా మంగళవారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి విభాగాల వారీగా ప్రథమ స్థానాలను దక్కించుకున్నారు. జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. భీమడోలు హైస్కూల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, సీనియర్ స్కూల్ సహాయకులు సుల్తాన్ అహ్మద్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు కౌశల్ ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించారు. ఇదే క్రమంలో మండల స్థాయిలో ప్రయివేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేర్వేరుగా చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విభాగంలో గుండుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం దక్కించుకున్నారు. ఇక ప్రయివేట్ పాఠశాలల పరంగా భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి అన్నే సుమన సాయిశ్రీ, తొమ్మిదో తరగతి విద్యార్థి తన్నీరు జ్యోతి విజయ శ్రీరామ్, ఎనిమిదో తరగతి విద్యార్థి వెన్నెల వర్షిత్ ఆయా విభాగాలలో ప్రథమ స్థానాలను దక్కించుకున్నారు.

బుట్టాయగూడెం : బుట్టాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కోర్సా సుబ్బలక్ష్మి, జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ మెంబర్ గుర్రం గంగాధర్ పోటీలను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ సిహెచ్.నరేంద్రరాయ్ హాజరయ్యారు. మండలంలోని మొత్తం 11 ఉన్నత పాఠశాలలకు చెందిన 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయినపర్తి ఏసుదాసు, ఫైదా కనకదుర్గ, మల్లవెల్లి గణేష్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

రాజ్యసభ సభ్యులు పాకాకు ఉపాధ్యాయ ఎంఎల్‌సి గోపీమూర్తి వినతి

ప్రజాశక్తి - భీమవరం



వినతి ఇస్తున్న ఎంఎల్‌సి గోపీమూర్తి

ఇన్ సర్వీస్ ఉపాధ్యా యులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, సమస్యను కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారా యణను పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి కోరారు. స్థానికంగా రాజ్యసభ సభ్యుని కార్యాలయంలో సత్యనారా యణకు గోపీమూర్తి మంగళవారం ఈ మేరకు మెమో రాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి గోపీమూర్తి మాట్లాడుతూ ఈ ఏడాది సెప్టెంబర్ ఒకటో తేదీకి ఐదు సంవత్సరాల తర్వాత ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులంతా సర్వీసులో కొనసాగాలంటే తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణులు కావాలని, లేదా ఉద్యోగం నుండి రిటైర్ కావాలని కోర్టు తీర్పు చెప్పిందన్నారు. ప్రమోషన్ కావాలంటే టెట్ పాస్ కావాల్సిం దేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిం దన్నారు. ఉద్యోగం పొందడానికి జిల్లా సెలక్షన్ కమిటీ పరీక్ష రాసి ఇంటర్వ్యూ ద్వారా ఎంపికై ఇప్పటికే25 సం వత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన వారికి టెట్ పాస్ కావాలనే నిబంధన సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని, 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించేలా మానవ వనరుల శాఖా మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈయన వెంట యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు ఉన్నారు.

హాస్టల్ మరమ్మతులకు నిధులు కోరాం

వసతి గృహ అధికారి నిర్మల

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - కలిదిండి

స్థానిక బిసి బాలికల వసతి గృహంలో సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించారు. నేలపైనే నిద్ర.. దుప్పట్లూ లేవు శీర్షికన ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి వివరణ ఇచ్చారు. ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం మొదటి అంతస్తులో గదుల్లో స్లాబ్ నుంచి నీరు కారుతున్నందున మరమ్మతుల కోసం విజయవాడ బిసి వెల్ఫేర్ డైరెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరినట్లు వసతి గృహ అధికారి బి.నిర్మల తెలిపారు.

ఉపాధ్యాయులకు అండగా యుటిఎఫ్

జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - ముసునూరు



యుటిఎఫ్ మండల కమిటీని అభినందిస్తున్న కెఎస్.లక్ష్మణరావు

యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండలంలో మంచి నాయకత్వ ప్రావీణ్యత సంపాదిస్తూ ఉపాధ్యాయులకు అండగా నిలుస్తుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు అన్నారు. మంగళవారం నిర్వహించిన యుటిఎఫ్ మండల నూతన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయ సంఘాలపై ఉందన్నారు. మిగతా ఉపాధ్యాయ సంఘాలతో పోల్చుకుంటే యుటిఎఫ్ ముందంజలో ఉందని ప్రశంసించారు. అనంతరం మండల కమిటీ ఎన్నికలో మండలాధ్యక్షులుగా జి.పద్మకిషోర్, మండల ప్రధాన కార్యదర్శిగా గుడిమెళ్ల రాంబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంవత్సర కాలంలో ముసునూరు మండల శాఖ చేసిన అనేకమైన పోరాటాలు, ఉద్యమాలు, ఉపాధ్యాయులకు అందించిన సేవలను జిల్లా అధ్యక్ష ప్రధాన సహాధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు ప్రశంసించారు. జిల్లా కౌన్సిల్ మెంబర్లు నూకల శ్రీదేవి, జి.యోగితా వింధ్య, మండల కార్యదర్శులుగా కాట్రు షాలిని, పిన్నమనేని అనూషలకు అవకాశం రావడం మహిళా ఉద్యమ స్ఫూర్తికి అద్దం పట్టినట్లు అయిందని జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కాసాని గాంగేయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ముస్తఫాలీ, రుద్రాక్షి రవికుమార్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

జిల్లా స్థాయి పోటీలకు త్రివిధ విద్యార్థులు



జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి – నూజివీడు టౌన్

జిల్లా అథ్లెటిక్స్ మూడు కిలోమీటర్ల రన్నింగ్, చెస్ టీమ్‌కు నూజివీడు త్రివిధ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన సాయి ప్రణవ్ అథ్లెటిక్స్‌లో, నక్షనరేంద్ర గీతిక చెస్ విభాగంలో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా స్థాయిలో కూడా తమ పాఠశాల విద్యార్థులు రాణిస్తారని ఆకాంక్షించారు. క్రీడాకారులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

6న సదస్సు జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి – చింతలపూడి

ఈ నెల ఆరో తేదీన ఏలూరులో నిర్వహించే ప్రపంచ పరిణామాలు – సోషలిజానికి పరిష్కారం సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వి‌ఎస్.నారాయణ పిలుపునిచ్చారు. సిఐటియు ఆఫీసులో 18వ మహాసభ విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా నవంబర్ ఆరో తేదీన జిల్లా కేంద్రం ఏలూరులో సీతారామ భక్తియ కళ్యాణమండపంలో ప్రపంచ పరిణామాలు– సోషలిజమే పరిష్కారం అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా కేంద్ర నాయకులు బి.వి.రాఘవులు విచ్చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, మండల కన్వీనర్ ఎస్.వెంకటేశ్వరరావు, కె కన్వీనర్ ఎన్.సువర్ణరాజు, టి.విజయరాజు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో ముసునూరు విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి – ముసునూరు

జిల్లా స్థాయిలో తమ విద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శైలజ అన్నారు. ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కోకో ఆటలో జిల్లా స్థాయిలో విజయం సాధించినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

విద్యార్థుల పారిశ్రామిక పర్యటన

ప్రజాశక్తి – దెందులూరు

పెదవేగి మం డలం విజయ రాయిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పారిశ్రామిక విద్య ప్రాధాన్యతను తెలుసుకునేందుకు ఎం.ఎస్. జాస్పర్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ (టాటా మోటార్స్), ఎస్‌హెచ్ లైన్ ఏలూరులో పర్యటించారు. పాఠశాల నుంచి 40 మంది విద్యార్థులు ఈ పారిశ్రామిక పర్యటనకు హాజరయ్యారు. ఉపాధ్యాయులు డిఎస్‌హెచ్.శివప్రసాద్, షేక్ ఆరిఫ్ (వొకేషనల్ టీచర్), బి.శ్రీను (వొకేషనల్ కోఆర్డినేటర్) ఈ విద్యార్థి బృందానికి నాయకత్వం వహించారు. ఎంఎస్ జాస్పర్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజర్ వై.ప్రభాకర్ విద్యార్థులకు పరిశ్రమ పనితీరును, ఉత్పత్తి ప్రక్రియలను వివరించారు.



పరిశ్రమలో విద్యార్థులు

రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి – చింతలపూడి

మండల ప్రజా పరిషత్ నిధులు రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఎంపిపి డాక్టర్ బాణావతు రాంబాబునాయక్ అన్నారు. మండలంలోని రేచర్ల సచివాలయం పరిధిలో రేచర్ల గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు, జెడ్‌పి నిధులు కూడా మంజూరయ్యాయని, త్వరలో మిగిలిన పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. ఎంపిపితో పాటు గ్రామ పెద్దలు పాల్గొని పనులను ప్రారంభించారు.

140 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి – ఉంగుటూరు

సామర్థ్యం కన్నా ఎక్కువ బరువులు మోయడంతో వెన్నుముక సమస్య ఉత్పన్నమవుతుందని రాజమహేంద్రవరం వేద హాస్పిటల్స్ వెన్నుముక నిపుణులు పి.తేజోఫణీంద్ర అన్నారు. చేబ్రోలు గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచి రందే లక్ష్మీసునీత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డాక్టర్ తేజో ఫణీంద్ర మాట్లాడుతూ మించిన బరువులు ఎవరూ మోయకూడదన్నారు. 140 మందిని పరీక్షించి మందులు ఉచితంగా అందించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ జడ్జి బొమ్మిడి అప్పారావు, మాజీ సర్పంచి రందే రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

నూజివీడు టౌన్ : పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలో లక్ష్మీ రామారావు ఆప్టికల్ షాపులో తిరివీధి లక్ష్మీరామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి కృష్ణ మాట్లాడుతూ ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తామన్నారు. సేవా ట్రస్ట్ తరపున పేదలకు ఉచిత కళ్లజోళ్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అవసరమైన వారికి రాయితీపై శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నెల తొమ్మిదో తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవంపై పోటీలు

ఉంగుటూరు : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. వ్యాసరచనలో ఝాన్సీ, నాగ శిరీష, సిరివెల్లి, వక్తృత్వంలో ఝాన్సీ, రవికిరణ్, డేవిడ్, క్విజ్‌లో జ్యోతి, శిరీష, డేవిడ్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారని ప్రిన్సిపల్ బివి.శ్రీనివాస్ తెలిపారు.

నేరాలు – ఘోరాలు

ట్రాక్టర్‌పై నుంచి పడి యువకుడు మృతి

ప్రజాశక్తి – జీలుగుమిల్లి

ట్రాక్టర్‌పై నుంచి పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని సిర్రివారిగూడెంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని సిర్రివారిగూడెం గ్రామానికి చెందిన పి.అఖిల్ (18) తల్లి తండ్రులు కొన్నేళ్ల క్రితం చనిపోవడంతో వాళ్ల మేనమామ వద్ద పెరుగుతున్నాడు. అయితే యువకుడు ట్రాక్టర్‌పై జీలుగుమిల్లి వచ్చి తిరిగి ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో వైన్‌షాపు సమీపంలో రహదారి పక్కనే ఉన్న మొద్దును ఎక్కించడంతో ట్రాక్టర్ ఒక్కసారిగా అదుపుతప్పడంతో ట్రాక్టర్‌పై నుంచి పడి మృతి చెందాడు. అనంతరం వేగంగా వెళ్తున్న ట్రాక్టర్ విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టగా విద్యుత్ స్తంభం సైతం విరిగిపోయింది. ఎస్ఐ క్రాంతికుమార్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి – బుట్టాయగూడెం

పొలంలో దుక్కు చేస్తుండగా కిందకు ఉన్న విద్యుత్ తగిలి విద్యుదాఘాతంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని కొమ్ముగూడెంలో చోటు చేసుకుంది. స్థానికంగా వ్యవసాయ కూలీగా పనిచేసే జంగారెడ్డిగూడెం మండలం తిరుమలపురం గ్రామానికి చెందిన దుర్గయ్య అనే వ్యక్తి నిమ్మగడ్డ సత్యనారాయణ అనే రైతు పొలంలో ట్రాక్టర్‌తో దుక్కు చేయడానికి వెళ్లాడు. దుక్కు చేస్తుండగా పొలంలో కిందికి ఉన్న విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. విద్యుత్ తీగలు చాలా తక్కువ ఎత్తులో ఉన్నాయని రైతులు పలుమార్లు విద్యుత్ శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి స్పందన రాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఐరన్ హార్డ్‌వేర్ షాపులో చోరీ

ప్రజాశక్తి – జంగారెడ్డిగూడెం

మండలంలోని తాడువాయిలో ఐరన్ హార్డ్‌వేర్ దుకాణంలో చోరీ జరిగింది. మంగళవారం గుర్తు తెలీని వ్యక్తి షాపులోకి ప్రవేశించి కౌంటర్‌లో ఉన్న సుమారు రూ.లక్ష నగదును అపహరించుకుపోయాడని షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుని గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

14న ఆర్‌టిసి కార్గో పార్శిళ్లకు బహిరంగ వేలం

ప్రజాశక్తి – ఏలూరు

ఎపిఎస్ ఆర్‌టిసి ఏలూరు కార్గో పార్శిల్ కార్యాలయంలో అన్ క్లెయిమ్డ్, అన్ ఐడింటిఫైడ్ 60 పార్శిళ్లకు బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఈ నెల 14వ తేదీ శుక్రవారం ఉదయం పది గంటలకు ఏలూరు కొత్త బస్టాండ్ ఆవరణలో ఉన్న 15వ నెంబర్ ప్లాట్‌ఫారం వద్ద ఈ వేలం నిర్వహించనున్నారు. ఆసక్తి గల వేలం పాటదారులు సదరు బహిరంగ వేలంలో పాల్గొనాలని సంస్థవారు తెలిపారు.

ఆయుధ డిపో ఏర్పాటును నిలిపివేయాలి

కొయ్యలగూడెం : మండలంలో ఆయుధ డిపో ఏర్పాటును ప్రభుత్వం నిలిపివేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బొగ్గవరపు బాబూరావు కోరారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బాబూరావు అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యా వేత్త అలుగు ఆనందశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుధ డిపో ఏర్పాటును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, సిపిఎం మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్‌కె.బాజీ, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళింపుడి సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ వైద్యంపై అవగాహన

ప్రజాశక్తి – నూజివీడు టౌన్

పట్టణంలోని కోనేరుపేట అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లో ఆయుష్ వైద్యం పట్ల ఆశా కార్యకర్తలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ హోమియో వైద్యురాలు వై.మాధవి మాట్లాడుతూ హోమియో, ఆయుష్ వైద్యంతో మధుమేహ నివారణ, సాధారణ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ మేరకు అన్ని వివరాలతో పొందుపరిచిన పుస్తకాన్ని ఆశా కార్యకర్తలకు అందించారు. ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించేందుకు నిత్యం కృషి చేయాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ సాయిసుధ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం ఎస్ఐగా వీరప్రసాద్

జంగారెడ్డిగూడెం : పట్టణానికి కొత్త ఎస్ఐగా ఎన్.వీరప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో నిడమర్రు ఎస్ఐగా సేవలందించిన ఆయన 20 రోజులు స్పెషల్ బ్రాంచిలో పని చేసినట్లు తెలిపారు. సోమవారం రాత్రి జంగారెడ్డిగూడెం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న గోవిందరావు

ప్రజాశక్తి – ఏలూరు సిటీ

ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఏలూరు అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు సూచించారు .ఏలూరు లోని పట్టణ ఆరోగ్య కేంద్రం పవర్ పేటలో జరుగుతున్న ఆశాడే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిబ్బందికి మలేరియా, డెంగీ, ఫైలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు తదితర వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. దోమలు పెరిగే నీటి ఆవాసాలను తొలగించాలన్నారు. గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి సర్వే జరిపి లార్వాలను గుర్తించి నాశనం చేయాలని చెప్పారు.

ఐఎంఎఫ్‌ఎల్ షాపులకు లైసెన్సుల కోసం దరఖాస్తుల స్వీకరణ

ఏలూరు అర్బన్ : ఏలూరు రూరల్ మండలంలో మూడు ఐఎంఎఫ్‌ఎల్ షాపులకు లైసెన్స్ మంజూరు కోసం లాటరీ ద్వారా ఎంపిక చేసేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.ఆవులయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గెజిట్‌లోని సీరియల్ నెంబర్ 23, 24, 26 షాపులను 2024 అక్టోబర్‌లో లాటరీ ద్వారా ఎంపిక చేసినప్పటికీ వేర్వేరు కారణాలతో ఇప్పటివరకు దుకాణాలు ఏర్పాటు చేయలేదు. దీంతో ఈ సంవత్సర కాలంలో మరో రెండు సార్లు నోటిఫికేషన్ ఇచ్చారు. అయినప్పటికీ ఎవరు ముందుకు రాకపోవడంతో సోమవారం మూడు మద్యం దుకాణాలకు 11 నెలల కాలానికి మరొకసారి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునేవారు ఈ నెల 10వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా దరఖాస్తులను సమర్పించాలని, దరఖాస్తుదారుల పేర్లను ఈనెల 12వ తేదీన కలెక్టరేట్‌లోని గౌతమీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ లాటరీ ద్వారా ఎంపికచేస్తారని తెలిపారు.

పోలీస్ స్టేషన్‌లో పలువురికి సత్కారం

ప్రజాశక్తి – మండవల్లి

క్రమశిక్షణతో కూడిన విద్యాభివృద్ధులు నేర్పి దేశం గర్వించదగ్గ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని ఎస్ఐ రామచంద్రరావు తెలిపారు. మండవల్లి పోలీస్ స్టేషన్లో లేడీ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఇటీవల నిర్వహించిన డిఎస్‌సిలో ఎంపికై కలిదిండి మండలం గోపాలపురంలో ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించిన పి.అఖిలశ్రావణిని, హోంగార్డు శ్రీనివాసరావు కానిస్టేబుల్ సాధించడంపై, బదిలీపై వెళ్తున్న శ్రీకాంత్‌లకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ కాకొల్లు రాజు, నాగేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ స్వామి, కానిస్టేబుల్స్ పోలీస్‌నాయుడు, రవి, మహేష్, శ్రీనివాస్, హోంగార్డులు రామకృష్ణ, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

వృత్తి విద్య నైపుణ్య పోటీలు

ముసునూరు : సమగ్ర శిక్షణ అభియాన్ ఆధ్వర్యంలో వృత్తి విద్య నైపుణ్య పోటీలు నిర్వహించినట్లు గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ కె.లక్ష్మీకుమారి తెలి పారు. గురుకుల బాలి కల పాఠశాలలో వృత్తి విద్య కోర్సుల ద్వారా సమగ్ర శిక్షణా అభియాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వృత్తి, విద్య నైపుణ్య పోటీలు కె.లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒకేష నల్ ట్రైనర్ బి.తులసిబాయ్, డి.డాఫ్రిన్ కళలు, సాహిత్యంపై అవగాహన కల్పించారు. కంప్యూటర్, బ్యూటీ అండ్ వెల్‌నెస్ విభాగంలో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

చిన్నారులకు చిక్కీల పంపిణీ

పోలవరం : మనకు ఉన్న సంపాదనలో కొంత భాగాన్ని సమాజ హితార్థం కోసం వినియోగించడం వల్ల ఆత్మసంతృప్తి కలుగుతుందని ఆప్తమిత్ర స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రంజిత్‌కుమార్‌దొర అన్నారు. మంగళవారం ఆయన పెద్ద కుమారుడు ముచ్చిక తేజ నాథ్ దొర పుట్టినరోజు సందర్భంగా చేగొండపల్లి, సింగన్నపల్లి, మామిడిగొంది గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వేరుశెనగ చిక్కీలును పంపిణీ చేశారు.

పాఠశాలలో విద్యార్థి నాయకత్వ ఎన్నికలు

ప్రజాశక్తి – జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెంలోని తపస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో విద్యార్థి నాయకత్వ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డెప్యూటీ హెడ్ బాయ్, డెప్యూటీ హెడ్ గర్ల్ పదవుల కోసం పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పూర్తిస్థాయిలో ఓ ఎన్నికల కేంద్రంలా అలంకరించారు. పోలింగ్ బాక్సులు, అభ్యర్థుల ఫొటోలు, గుర్తులు, కోడ్‌లు ఇలా అన్నీ సక్రమంగా అమర్చి విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఛైర్మన్ దాకరపు కృష్ణ ప్రారంభించారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి : చింతమనేని

దెందులూరు : దెందులూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధితో పాటు పరిశుభ్రతకు సైతం అధిక ప్రాధాన్యత ఇవ్వాలంటూ అధికారులకు, సిబ్బందికి దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ సూచించారు. గాలాయగూడెంలో గ్రామంలో వైసిపి హయాంలో నిర్మించిన రైతు సేవా కేంద్రం భవనంలో ప్రస్తుతం సచివాలయం నిర్వహిస్తున్నారని, అయితే ఆ భవనం నిర్మించిన అనతి కాలంలోనే అధ్వాన స్థితికి చేరుకుందని, నిర్మాణంలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎంఎల్‌ఎను కోరారు. సచివాలయ భవనాన్ని సందర్శించిన ఎంఎల్‌ఎ దీనిపై అధికారులు సమగ్ర విచారణ చేసి తనకు నివేదిక అందించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం సోమవరప్పాడు, గంగన్నగూడెం, గాలాయిగూడెం, గోపన్నపాలెం గ్రామాల్లో పర్యటించి గ్రామాలను పరిశుభ్రవవంతంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

డ్రెయినేజీ పూడ్చేశారంటూ ఆవేదన

ప్రజాశక్తి – ముదినేపల్లి

మండలంలోని పేయ్యేరు పంచాయతీ పరిధిలోని అలేఖ్య వెంచర్ వెనుక గత మార్చిలో మూడు లే అవుట్ వెంచర్లు వేశారని, దీని కారణంతో అలేఖ్య వెంచర్‌లోని వర్షపు నీరు, మురుగునీరు బయటకు పారుదలలేక తీవ్రఇక్కట్లు పడుతున్నట్లు అలేఖ్య వెంచర్ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అలేఖ్య వెంచర్ వాసులు మాట్లాడుతూ నూతనంగా అలేఖ్య వెంచర్ వెనుక మూడు లే అవుట్ వెంచర్ వేశారన్నారు. ఈ కారణంగా అలేఖ్య వెంచర్‌లోని మురుగు పోయేందుకు గతంలో ఏర్పాటు చేసిన డ్రెయినేజీని పూడ్చివేయడంతో మురుగు నీరు బయటకు పోయే మార్గం లేక నివాసాల ఎదుట నిల్వ ఉంటుందన్నారు. డ్రెయినేజీని పూడ్చి వేయడంతో రోడ్లపైనే నీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో తీవ్ర అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి పూడ్చి వేసిన డ్రెయినేజీని పునరుద్ధరించాలని అలేఖ్య వెంచర్ వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

జిల్లెల్లగూడెంలో కారం పార్వతి వర్థంతి

ప్రజాశక్తి – పోలవరం

కారం పార్వతి 28వ వర్ధంతిని జిల్లెల్లగూడెం పంచాయతీ మనుగోపాలలో మంగళవారం నిర్వహించారు. రామాలయం వద్ద నుంచి స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించి ఏజెన్సీ గిరిజన సంఘం కార్యదర్శి కుంజం రామారావు ఎర్రజెండాను ఎగురవేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పార్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు సవలం రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్ర మంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్‌భాషా, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజా కళాకారుల గానం చేసిన విప్లవ గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

తుపాన్ బాధితులకు కూటమి చేయూత

ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి

ప్రజాశక్తి – ఏలూరు సిటీ

తుపాన్ ప్రభావంతో నష్టపోయిన వారికి కూటమి ప్రభుత్వం చేయూత అందిస్తోందని ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారితో పాటు భారీ వర్షాల కారణంగా పని దినాలు నష్టపోయిన పేదలకు కూడా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఏలూరు మినీ బైపాస్ రోడ్డులో గూడారాలు వేసుకుని బొమ్మలు తయారు చేసుకుంటూ జీవిస్తున్న పేదలు ఇటీవల భారీ వర్షాలకు ఉపాధి కోల్పోయారు. వారికి ఇప్పటికే నిత్యావసర సరుకులు అందించగా మంగళవారం కుటుంబానికి రూ.మూడు వేల చొప్పున నష్టపరిహారం అందించారు.

నిత్యావసరాల పంపిణీ

చింతలపూడి : మొంథా తుపాన్ ప్రభావం చూపించిన ప్రాంతాల్లో ప్రజలకు, మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా నిత్యావసరాలు పంపిణీ చేస్తుందని చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. మండలంలోని ప్రగడవరంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద మత్స్యకారులకు మంగళవారం నిత్యావసరాలు అందించారు.

ప్రయాణికుల ప్రాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి – చింతలపూడి

ప్రయాణికుల ప్రాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. చింతలపూడి నగర పంచాయతీలో అతి వేగంగా వెళ్తున్న ప్రయివేట్ ట్రావెల్స్ బస్సును ఆపి డ్రైవర్‌కు కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి వేగంగా వెళ్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ట్రావెల్ బస్సులో డ్రైవర్లు కచ్చితంగా ఇద్దరు ఉండాలన్నారు. తాగి బస్సు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

17 నుంచి బస్సుల తనిఖీ

ప్రజాశక్తి – చింతలపూడి

ఈ నెల 17వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా రోడ్డు రవాణా శాఖ దాడులు నిర్వహిస్తున్నట్లు జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్‌కె.కరిమ్, చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో ఆర్‌టిఒ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గానికి వచ్చే ట్రావెల్స్ బస్సులు తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు.

మహారాజ శ్రీ మోటార్ యాక్సిడెంట్స్ క్లయిమ్స్ ట్రిబునల్, మరియు 7వ అదనపు జిల్లా న్యాయస్థానము, విజయవాడ వారి కోర్టులో
M.V.O.P. 209/2024

Between:
కూచిభోట్ల భానుమతి & వగైరా ...పిటిషనర్
అండ్
పరసా వెంకటపతి & వగ్గైరాలు ...రెస్పాండెంట్
రెస్పాండెంట్ No: 1&2

పరసా వెంకటపతి మరియు పరసా శాంభవి, టాటా మ్యాజిక్ ఓనర్ మరియు డ్రైవర్, AP16TVC0572, డోర్.నెం. 4-49, శ్రీహరిపురము, అప్పారావు పేట, పెయ్యేరు, ముదినేపల్లి, ఏలూరు జిల్లా.

పైన వ్యాజంలో పిటిషన్ దాఖాలు చేసినందున ఇందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నయెడల తేది.14-11-2025న ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఈ కోర్టువారి ఏదుట హాజరు కావలని లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయువురని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది :14-11-2025

నందుల నటరాజ్
న్యాయవాది, విజయవాడ
సెల్ : 9490716636

మహారాజశ్రీ భీమవరం Ist Additional Civil Judge (Junior Division) వారి కోర్టులో
I.A.No.409/2025 in O.S.107/2013

Petitioner/వాది :
Muddundi Subbaraju
Respondents/Defendants :
Muddundi Rama Raju @ Rama Krishnam Raju (Died) & Others
6th Respondent Address :
Muddundi Matha, W/o.Late M.Rama Raju @ Rama Krishnam Raju, R/o.Beside By raju Foundation, Peddamiram Village, Kalla Mandalam, W.G.Dt., A.P.

పై నెంబరు Petition గ్రంథంలో 6వ Respondent అయిన మీకు, Noticeలను court ద్వారా మరియు post ద్వారా అనేక పర్యాయములు పంపించినను సదరు ఉద్దేశ్యములు Notice లను తీసుకోకుండా Avoide చేయుచున్నారు. కాబట్టి శ్రీ Court వారు Substitution by Way paper publication ద్వారా Notice అమలు పరుచు నిమిత్తము ది.11-11-2025 తేదీనకు వాయిదా వేసినారు. కావున వాయిదా తేదీ ఉదయం 10.30 గంటలకు పై Court వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క Advocate ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియజేసుకోవలెను. లేనియెడల పై నెంబరు Petition గ్రంథము మీ పరోక్షము నందు తీర్మానించబడును.

Subbarayudu, Advocate
Place: Bhimavaram Bhimavaram
Dt. 1-11-2025 Cell:9963285565

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.1303/2025 in I.P.No.41/2006

Between:
అఫీషియల్ రిసీవర్, ప.గో.జిల్లా., ఏలూరు
Vs ...పిటీషనర్
బాయిశెట్టి శ్రీ రామలక్ష్మి సావిత్రి వగైరాలు
...రెస్పాండెంట్స్

పై నంబరు పిటిషన్ నందు 2 మరియు 4 రెస్పాండెంట్స్ అయిన ద్వారంపూడి వేణుగోపాల కృష్ణారెడ్డి, S/o.పల్లా రెడ్డి, పెంటపాడు, పెంటపాడు మండలం మరియు 4వ రెస్పాండెంటు అయిన చిలకా అనురాధ, W/o.సురేష్, తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం మండల వాస్తవ్యులకు కోర్టు నోటీసులు అమలు జరగనందున వారికి నోటీసులు Substituted సర్వీసు ద్వారా అమలు చేయుటకు గాను శ్రీకోర్టు వారు ఉత్తర్వులు యిచ్చినారు. కావున పైన ఉదహరించిన 2 మరియు 4 రెస్పాండెంట్స్ ది.12-11-2025న పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపగలరు. లేనియెడల వారి పరోక్షమున తీర్పుగావింతురు అని తెలియజేయడమైనది.

Dasari Akanth
పిటీషనర్స్ తరపు అడ్వకేటు
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం.
తేది.04-11-2025 సెల్: 9885773399

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.32/2025 in O.S.No.61/2024

DHR/వాది : కరిపెట్టి వెంకట్రావు, S/o.అర్జునరావు, గర్భ్వ పేకేరు, H/o.పేకేరు.
JDR/ప్రతివాది : ఇందుగమిల్లి సుబ్బారావు, S/o.వెంకట్రావు, డోరునెం.2-118, గర్భ్వ పేకేరు, H/o.పేకేరు.

DHR/వాది వేయించిన ప్రకటన

పై నెంబరు వారంటు గ్రంథములో మీరు JDR అయివుండి శ్రీకోర్టు వారు OR 21 R 64, 66 CPC వేలం నోటీసులు మీరు తీసుకొనక కాలయాపన /జాప్యం చేయుచున్నందున సదరు వారంటు గ్రంథములోని పిటిషను E.A.104/2025 Dt.17-10-2025 వ తేదీన శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం. యీ పత్రికా ప్రకటన ద్వారా శ్రీకోర్టు వారు మీకు వేలం నోటీస్లు అమలు జరుగుటకు గాను ఈ పత్రికా ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 రోజుల లోపుగా శ్రీకోర్టు వారు ఎదుట మీరు గాని మీ తరపున అడ్వకేట్ గారు ద్వారా గాని స్వయంగా హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.Pavan Nagendra Kumar
DHR/వాది తరపు అడ్వకేట్
Tanuku AP1061/2020
05-11-2025 Tanuku. Cell: 9948906884

IN THE COURT OF THE HON'BLE I. ADDL. JUNIOR CIVIL JUDGE AT :: SANGAREDDY
O. S. No. 686 of 2021

BETWEEN:-
Smt. Pochigari Lavanya ... Plaintiff
AND
Dacharam Narsimulu and others ...Defendants

NOTICE

To,
Smt A. Aruna Kumari, W/o. A.Venkateshwar Rao, Aged: 52 years, Occ:Housewife, R/o. Flat No:203, R K Enclave, Shanthi Nagar, 7 th Lane, Eluru, West Godavari District, A P-534 007.
...Defendant No. 5

Take notice that, the above case vide OS. No.686/2021 stands posted to **14-11-2025** at **10.30 A.M** for your appearance before the Hon'ble I. Addl. Junior Civil Judge at Sangareddy. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY COURT ORDER//
S. MANIKYAM GOUD
(Advocate,Sangareddy)

IN THE COURT OF THE HON'BLE I. ADDL. JUNIOR CIVIL JUDGE AT :: SANGAREDDY
I. A. No. 263 of 2021
IN
O. S. No. 686 of 2021

BETWEEN:-
Smt. Pochigari Lavanya ...Petitioner/Plaintiff
AND
Dacharam Narsimulu and others ...Respondents/Defendants

NOTICE

To,
Smt A. Aruna Kumari, W/o. A.Venkateshwar Rao, Aged: 52 years, Occ:Housewife, R/o. Flat No:203, R K Enclave, Shanthi Nagar, 7 th Lane, Eluru, West Godavari District, A.P-534 007.
...Respondent/Defendant No. 5

Take notice that, the above case vide I. A. No. 263/2021 in O S. No. 686/2021 stands posted to **14-11-2025** at **10.30 A.M** for your appearance before the Hon'ble I. Addl. Junior Civil Judge at Sangareddy. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY COURT ORDER//
S. MANIKYAM GOUD
(Advocate,Sangareddy)

మహారాజశ్రీ భీమవరం Ist Additional Civil Judge (Junior Division) వారి కోర్టులో
I.A.No.410/2025 in O.S.107/2013

Petitioner/వాది :
Muddundi Subbaraju
Respondents/Defendants :
Muddundi Rama Raju @ Rama Krishnam Raju (Died) & Others
6th Respondent Address :
Muddundi Matha, W/o.Late M.Rama Raju @ Rama Krishnam Raju, R/o.Beside By raju Foundation, Peddamiram Village, Kalla Mandalam, W.G.Dt., A.P.

పై నెంబరు Petition గ్రంథంలో 6వ Respondent అయిన మీకు, Noticeలను court ద్వారా మరియు post ద్వారా అనేక పర్యాయములు పంపించినను సదరు ఉద్దేశ్యములు Notice లను తీసుకోకుండా Avoide చేయుచున్నారు. కాబట్టి శ్రీ Court వారు Substitution by Way paper publication ద్వారా Notice అమలు పరుచు నిమిత్తము ది.11-11-2025 తేదీనకు వాయిదా వేసినారు. కావున వాయిదా తేదీ ఉదయం 10.30 గంటలకు పై Court వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క Advocate ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియజేసుకోవలెను. లేనియెడల పై నెంబరు Petition గ్రంథము మీ పరోక్షము నందు తీర్మానించబడును.

Subbarayudu, Advocate
Place: Bhimavaram Bhimavaram
Dt. 1-11-2025 Cell:9963285565

మహారాజశ్రీ భీమవరం Ist Additional Civil Judge (Junior Division) వారి కోర్టులో
I.A.No.411/2025 in O.S.107/2013

Petitioner/వాది :
Muddundi Subbaraju
Respondents/Defendants :
Muddundi Rama Raju @ Rama Krishnam Raju (Died) & Others
6th Respondent Address :
Muddundi Matha, W/o.Late M.Rama Raju @ Rama Krishnam Raju, R/o.Beside By raju Foundation, Peddamiram Village, Kalla Mandalam, W.G.Dt., A.P.

పై నెంబరు Petition గ్రంథంలో 6వ Respondent అయిన మీకు, Noticeలను court ద్వారా మరియు post ద్వారా అనేక పర్యాయములు పంపించినను సదరు ఉద్దేశ్యములు Notice లను తీసుకోకుండా Avoide చేయుచున్నారు. కాబట్టి శ్రీ Court వారు Substitution by Way paper publication ద్వారా Notice అమలు పరుచు నిమిత్తము ది.11-11-2025 తేదీనకు వాయిదా వేసినారు. కావున వాయిదా తేదీ ఉదయం 10.30 గంటలకు పై Court వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క Advocate ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియజేసుకోవలెను. లేనియెడల పై నెంబరు Petition గ్రంథము మీ పరోక్షము నందు తీర్మానించబడును.

Subbarayudu, Advocate
Place: Bhimavaram Bhimavaram
Dt. 1-11-2025 Cell:9963285565

పేపరు ప్రకటన

ఏలూరు జిల్లా, ఏలూరు కార్పొరేషన్, కొత్తపేట, కర్రి రామారావు వీధి, డోరునెం. 20ఎ-11-32/1రు కాపురస్థురాలు గేదెల శ్రీనివాస రావు గారి కుమార్తెయున్ను, రంబ చంద్రశేఖర్ గారి భార్య రంబ రమ్య తెలియచేయునది ఏమనగా :

ఏలూరు కాపురస్థులు కొడవటి కోటేశ్వర రావు గారి కుమారుడు కొడవటి సత్యనారాయణ గారు ది.28-07-2025వ తేదీన పిల్లల వెంకట కుమారి వగైరాల వలన దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని క్రయం పొంది ఏలూరు ఆర్.ఓలో ద.నెం.7085/2025 రుగా రిజిష్టరీ పొందిన ఆస్తిని నేను ది.03-11-2025వ తేదీన వారి వలన విక్రయ అగ్రిమెంటు వ్రాయించుకొనివున్నాను. సదరు ఆస్తిపై ఎవరికైన ఆక్షేపణలువున్న యెడల ది.10-11-2025వ తేదిలోగా తెలియ పరచగలరు. తదుపరి ఏమైన ఆక్షేపణ తెలియపరచిన నాకు ఏ విధమైన బైండవర్ కావని తెలియపర్చుచున్నాను.

షెడ్యూలు

ఏలూరు జిల్లా, ఏలూరు సబ్-డి, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్, తంగెళ్ళమూడి, ఎన్.పి వార్డు, 48వ డివిజన్ శ్రీ మల్లేశ్వర దేవస్థానం టి.యస్.నెం.11, 22 ర్లు దాఖలా డోరునెం.16బి-14-114రు అసెస్‌మెంటు నెం.1075012769 రు దాఖలా చ.గ.120.0.0లు లేక 100.33 చ.మీల అందులోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ ఆర్.సి.సి బిల్డింగు వగైరా ఆస్తికి హద్దులు :
తూర్పు: నున్నా రామకృష్ణారావు గారి ఆస్థి
దక్షిణం: పులిబండి సత్యనారాయణ గారి ఆస్థి
పడమర: రోడ్డు
ఉత్తరం: డ్రైనేజ్
యీ హద్దుల మధ్య చ.గ.120.0.0 ములు స్థలము అందులోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ ఆర్.సి.సి బిల్డింగు, అందులోని 7 కరెంటు సర్వీసులు, నీటి కుళాయి వగైరా యావదాస్థిన్నిసహా

ఏలూరు **రంబ రమ్య**
ది.04-11-2025 ఫోన్:95334 49292